19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 23 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** వయో వృద్ధులైన కన్న వారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బి.సత్యప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సం రక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను ,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్క రించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు-2007 రూల్స్ 2011 లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను,కరపత్రాల ను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్

2లో

## ప్రజలకు జవాబుదారిగా ఉంటాం...

# కళ్ళబొల్లి మాటలు చెప్పం

◆ధర్మారంలో ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 22 :** పనిచేసి చూపిస్తూ ప్రజలకు జవాబుదారిగా ఉంటామని కళ్ళబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలోఏర్పాటు చేసిన పాత్రికే య సమావేశంలో మాట్లాడారు. ధర్మారం మండలంలో అధికారం లోకి వచ్చిన కేవలం15 నెలల్లోనే సుమారు 10 కోట్ల రూపాయల అభివృద్ధి చేయడం జరిగిందని, పని చేసుకుంటూ జవాబు దారి గా ఉండడం తప్ప మాయమాట లు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించబోమని తెలిపారు. ధర్మారం నుండి ఎండపెల్లి వరకు బైపాస్ రోడ్డు కొరకు 2 కోట్లకు ప్రపోజల్స్ తయారు చేయడం జరిగిందని,అది పూర్తయితే వ్యాపారపరంగా,

2లో

## ఇంటర్ ఫలితాల్లో అన్ని విభాగాల్లో "అల్ఫోర్స్" జయకేతనం

**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్, 22 :** నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించారు.సీనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ. విభాగంలో 1000 మార్కులకు గాను జె. అంజనా 997 మార్కులు సాధించి రాష్ట్రములో అగ్రగామిగా నిలవడం జరిగింది. 11 మంది విద్యార్థులు 990 మరియు అపై మార్కులు సాధించారు.యం. పి. సి. విభాగంలో 1000 మార్కులకు కె. రుత్విక్ 996 రాష్ట్రములో అత్యున్నత స్థానంలో నిలవగా పి. శ్రీనిత్యరెడ్డి 995 యమ్. రుత్విక 995, ఎ. లక్ష్మీప్రసన్న 995, ఎస్. సేవిత 994, వి.ఋషికేష్ 994, యమ్. అక్షత 994, వి.సాహితి 994 ఎస్. కార్తికేయ 994. జి. లక్ష్మిప్రసన్న 994. కె. వర్షిణి 994, యమ్. కీర్తి 994 మార్కులు సాధించి ఉన్నతస్థానంలో నిలిచారు. 128




మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు సాధించడం విశేషం. మరియు 900 ఆపై మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 2293.యం. ఇ. సి. విభాగంలోను 1000 మార్కులకు గాను వి. అక్షయ్వర్ధన్ 988. వి. రిషీత 988, మార్కులు సాధించారు.సి. ఇ. సి. విభాగంలోను 1000 మార్కులకు గాను బి. గ్రీష్మా 987 మార్కులు సాధించారు.జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో యం. పి. సి. విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. లహరి 468 హప్సహస్నాన్ 468, తహూరా నూర్ 468. టి. అన్విత రేడ్డి 468 సి. హెచ్. అమతౌరాజ్ 468, పి. కిర్తిశ్రీ 468, జె. ప్రసూనాశ్రీ 468 ఎన్. క్రిష్ణవేణి 468, జి. తరుణ్ 468, డి. నాగాసాగర్ 468, జె.ప్రణవ్ష 468, జి. సూర్యప్రకాశ్ 468, ఎ. శశివర్ధన్రెడ్డి 468, ఎల్. హాసిని 468, యమ్. శ్వేత 468, కె. పల్లవి 468, కె. అనుపమ 468, ఏ నిచిత 468, జి. తరుణ్ 468 జి. లక్ష్మిప్రియ 468 ఎ మొత్తం 20 మంది విద్యార్థులు 468 మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 66 మంది విద్యార్థులు 467 మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని పెంచారు.బైపిసి. విభాగంలో 440 మార్కులకు గాను నభిలాతరీమ్ 438, జోహ మహవీష్ 438,సామాపిరదోష్ 438 మార్కులు సాధించారు. 10 మంది విద్యార్థులు 437

2లో




## అధికారం ప్రధానం కాదు..

# నీతి.. నిజాయితీ ప్రధానం...

◆రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** అధికారం ప్రధానం కాదని, నీతి.. నిజాయితీ ప్రధానమని, రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 11,12వ వార్డుల్లో జైబాపు.. జైభీమ్.. జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీతి, నిజాయితీకి కట్టుబడి ఉందని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ఉమ్మడి రాష్ట్రంలోనే జగిత్యాలను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, అభివృద్ధికి ఏహోదా ప్రధానం కాదని, ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గం పులివెందులతో పోటీ జగిత్యాలను అభివృద్ధి చేశానన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ

2లో

## భూ సమస్యల శాశ్వత

# పరిష్కారానికి "భూభారతి"

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 22 :** దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో మంగళవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారి తనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశ



పెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతా యని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందిం చారని

2లో

## ఇంటర్ ఫలితాల్లో అన్ని విభాగాల్లో "అల్ఫోర్స్" జయకేతనం

**మొదటి పేజీ తరువాయి...** అపై మార్కులు సాధించారు. M.E.C. విభాగంలో 500 మార్కులకు గాను ఆర్. చిద్విలాస 491, మార్కులు, మరియు C.E.C. విభాగంలో 500 మార్కులకు గాను పి. భవజ్ఞ 493 మార్కులు సాధించారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని నాణ్యమైన భోధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు దానికి నిదర్శనం అని, నేటి ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వీతియ సంవత్సర ఫలితాలే అని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని నరేందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల ప్రకటించబడిన ఐ.ఐ.టి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణించారని, రాబోయే నీట్ మరియు ఎమ్సెట్ ఫలితాలలో కూడ అఖండ విజయం సాధిస్తారని నా ప్రగాఢ విశ్వాసంఅని నరేందర్ రెడ్డి అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ మరియు విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది. ఇంటర్ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా ఆల్ఫోర్స్ అణీముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను చైర్మన్ నరేందర్ రెడ్డి అభినందించారు.

## కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**కుమార్ నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందించారు. జిల్లాలోని జిల్లా,డివిజన్, మండలాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీల్లో చట్టానికి సంబంధించిన పోస్టర్లు అంటించడం,కరపత్రాలు పంచడం తో అందరికీ అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధి కారి వెల్ముల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్య క్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్ ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,దేవేందర్ రావు, ఎం.డి.ఇక్బాల్,నారాయణ ,కొండాపూర్ యాకూబ్ హుస్సేన్, జాఫర్,బాలయ్య, మధుసూదన్, జలజ,విజయ లక్ష్మీ,ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారిగా ఉంటాం... కళ్ళబొల్లి మాటలు చెప్పం

**మొదటి పేజీ తరువాయి...**రవాణా పరంగా ధర్మారం మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. గెలిచినప్పటి నుండి ఇప్పటి వరకూ ప్రతి మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఈ ప్రాంత సాగు త్రాగు నీరు అందించే విషయంలో, అదే విధంగా,ఈ ప్రాంతంలో ఒక ఐటీఐ కళాశాలను ఏర్పాటుకు కృషి చేస్తామని,ప్రజలకు మేలు జరిగే విధంగా పనులను చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుం దని,పత్తిపాక రిజర్వాయర్ ద్వారా ఈ ప్రాంతాలలో చివరి ఆయకట్టు వరకు సాగు నీటిని అందిస్తామని,మేడారం రిజర్వా యర్ నిర్మాణం చేసే టప్పుడు ఈ ప్రాంత నీటి వాటా ఎంతని గత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ ఎందుకు కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులను ప్రశ్నించలేదని, ఏ ఎన్నికల్లో అయినా ఈ ప్రాంతం నుండి నాకు మంచి మెజారిటీ ఇవ్వడం జరిగిందని, ఒక డిగ్రీ కాలేజీ కావాలని యువకులు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. త్వరలో కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని,గత ప్రభుత్వంలో అన్ని పనులు కాగితాలకే పరిమితం కావడం జరిగిందని,డబ్బులు లేకున్నా, దొంగ ప్రొసీడింగ్స్ ఇస్తూ ప్రజల ను తప్పు దోవ పట్టించడం జరిగిందని,గత ప్రభుత్వంలో చేసిన మోసపూరిత పనులు మేము చెయ్యమని,ధర్మారం మండలం అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని విప్ అడ్లూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ప్రధానం కాదు.. నీతి.. నిజాయితీ ప్రధానం...




**మొదటి పేజీ తరువాయి...**సౌకర్యం, 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. రాహుల్గాంధీ ఆలోచన విధానాన్ని ప్రజలకు చేరవేయాలని కార్యకర్తల కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్. టి. విజయలక్ష్మి దేవేందర్రెడ్డి, నందయ్య, కొత్త మోహన్, అల్లాల సరిత రమేష్ రావు, నక్క జీవన్, గిరిధర్, జగదీశ్వర్,అనిత, జయశ్రీ రఘు, పద్మ సింగరావు, కమల్, బారీ, నేహల్, గాజుల రాజేందర్, భీరం రాజేష్, రఘువీర్ గౌడ్, మధు, నాగేంద్ర, విసూత్న రెడ్డి, పరిక్షిత్ రెడ్డి, ప్రదీప్, రాజేష్, మధు, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి "భూభారతి"

**మొదటి పేజీ తరువాయి...** తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధి కారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు,పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు,కొలతలు,భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు,వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుం దని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహాసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించ బడినదని, భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ భూ భారతి చట్టం దేశానికి దిక్సూచిలా నిలవనుందని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతు అవసరానికి భూమి అమ్ముకొని వ్వకుండా చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. 2004లో ఆ నాటి ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసిల్దార్ వెంకటలక్ష్మి ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం



సౌందరికారి లహరి 468/ 470 MPC | Hasnain 468/470 MPC | CEC ఎండి సంసియా 492 | CHARAN 466/470 MPC

పల్లె భవజ్ఞ 493/500 CEC | వి అంజన 467/470 MPC | MAHIRA BASRI CEC 1ST YEAR

CEC అర్ఫా తనీం 491 | ప్రత్యూష 466/470 MPC | నవ్య 466/470 MPC | అనుగంటి నిషిత 467/470 MPC

SOBIYA TASNEEM BPC 1ST YEAR | VARNITH 993/1000 2YR MPC | Krishnaveni 992/1000 MPC 2YR | పి ప్రసీద 994/1000 ఎంపీసీ 2YR

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన మొదటి ద్వితీయ సంవత్సరం ఫలితాలలో జగిత్యాలలోని ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజెస్ విద్యార్థులు సత్తా చాటారు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో హఫ్సా హస్నాయన్ 468,సౌందర్యకారి లహరి 468, వి అంజన 467,అనుగంటి నిషిత 467, ఎం ప్రత్యూష 466, పి నవ్య 466, బి అనన్య రెడ్డి 466,జి చరిత 466, చరణ్ 466 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో పల్లె భవజ్ఞ 493,ఎండి సంసియా 492,అర్ఫా తనీమ్ 491, మహీరా బాస్రి 491, కే మౌనిక 490,అయేషా ఫిర్దోస్ 490 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో సోబియా తస్నామ 436 మార్కులు,రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి.ప్రసీద 994, వర్నిత్ 993, కృష్ణవేణి 992, ఫిర్దోస్ 992,ఏ నిషిత 991, పి మైథిలి 991, ఎన్ శ్రీయుక్త 990 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో సలేహా తబస్సుమ్ 990 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యూయేషన్‌డే వేడుకలు

**-దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు**
**-అలరించిన కుంగ్ - పూ విన్యాసాలు**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 22 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం గ్రాడ్యూ యేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యార్థులు ధరించిన గ్రాడ్యూ యేషన్ దుస్తులు పలువురిని ఆకర్షించాయి. కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ,విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించి,విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈసందర్భంగా విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు.వేడుకల్లో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. విద్యా ర్థులు చేసిన కుంగ్-పూవిన్యాసాలు అలరించాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహ్మద్ శహెదొద్దిన్, వైస్ ప్రిన్సిపల్ ఏ.జ్యోతి, పీఈటి మమత, కుంగ్-పూ,మాస్టర్ కస్తూరి ప్రవీణ్,పాఠశాల ఉపాధ్యాయు లు రాజేష్,శ్రావణి,సమత, అంజలి, కార్తిక, నవ్య, వి.శిరీష, సాహితి, జి.శిరీష, స్వప్న, సువర్ణ, అనూష, అండాలు, మంజు భార్గవి,రజిత, మల్లీశ్వరి,శ్రీలేఖ,వనజ, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 22 :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. పట్టణంలోని 24వ వార్డు గోవిందగిరినగర్, పద్మపురివాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అలవాల భారతి, అంగన్ వాడి టీచర్ సుజాత, లక్ష్మీ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

## వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 22 :** ఈ నెల 27 వరంగల్ జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బి.ఆర్.యస్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ అన్నారు. మంగళవారం రాయికల్ మండల అల్లీపూర్ గ్రామంలో బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈనెల 27న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చేలా ప్రణాళిక రూపొందించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు దావ సురేష్,మండల,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం,మండల ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు,మాజీ ఎంపీటీసీ సభ్యులు మోర విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు రాచమడుగు స్పందన సాగర్ రావు,నాయకులు అనుమల్ల మహేష్,ఎర్రవేని తిరుపతి,ముదం శ్రీను,మోహిద్, జగదీష్ ,రాజేష్,మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఫలితాలు


**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 22 :** హైదరాబాద్, కరీంనగర్ లాంటి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగానికి చెందిన విద్యార్థిని వి.ఝాన్సీ 977/ 1000 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. బైపీసీ విభాగానికి చెందిన మధుప్రియ 931 / 1000, మొదటి సంవత్సరం ఎంపీసీ హర్షవర్ధన్ 451/470,బైపిసి ముస్కాన్ బేగం 392/470 మార్కులు పొందారు.రాయికల్ మండలంలోని ఐటిక్యాల్ మోడల్ స్కూల్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగానికి చెందిన త్రిష 951/ 1000, బైపిసి లో రాజేశ్వరి 939/ 1000, మొదటి సంవత్సరం ఎంపీసీ రశ్మిత 460/ 470, బైపిసి సౌమ్య 404/470 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్, ప్రణుతి కళాశాల చైర్మన్ కట్కమ్ రవి,కరస్పాండెంట్ మచ్చ నారాయణ, ప్రిన్సిపల్ బందెల తిరుపతి, డైరెక్టర్లు పారిపెల్లి శివప్రసాద్,వినోద్,నరేష్ అధ్యాపక బృందం అభినందించారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి కృషి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 22 :** చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి కృషి చేస్తామని ఐసిడిఎస్ సూపర్వైజర్ షామీమ్ సుల్తానా అన్నారు. మంగళవారం పోషన్‌పక్వాడకార్యక్రమం లో భాగంగా మండలంలోని బండలింగాపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు,బాలింతల సమక్షంలోగ్రాడ్యు యేషన్ డే, సిబిఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.తల్లులకు పిల్లల అభివృద్ధి గురించి వివరించి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరంల లోపు పిల్లల బరువులు ఎత్తులు తీసి స్థానికంగా దొరికే కూరగాయలు, పండ్లు,ఆకుకూరలు, చిరుధాన్యాలు విరివిగా తీసుకోవాలని తల్లులకు సూచించారు.అనంతరం పెరటి తోటల ప్రాముఖ్యతను,పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత శానిటేషన్ గురించి ప్రత్యేకమైన సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గంగమని, భాగ్యలక్ష్మి ,వెన్నెల, ఏయన్ఎం అనీలా, ఆశకార్యకర్త వాణి, మహిళలు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎన్ఎస్వి విద్యార్థుల ప్రతిభ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** ఇంటర్మీడియేట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో జగిత్యాల పట్టణంలోని ఎన్ఎస్వి జూనియర్ కళాశాలవిద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ద్వితీయ సంవత్సర ఎంపిసి విభాగంలో ఎండి. రయ్యాన్ 991/1000, ప్రథమ సంవత్సర ఎంపిసి విభాగంలో టి. లావణ్య 464, కె. కీర్తి 464, సిఈసి విభాగంలో ఎండి. ఫెరోజ్ 474, ఎం.ఆకాష్ 473 మార్కులు సాధించి సత్తా చాటారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్, అధ్యాపకులు అభినందించారు.

## అనాదలైన చిన్నారులకు పెద్దపల్లి లయన్స్‌క్లబ్ చేయూత




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 22 :** తండ్రి మరణించి, తల్లి దూరమై అనాదలైన పిల్లలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 30 వేల నగదు ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకుంది. ధర్మపురి నియోజకవర్గ పరిధి వెల్గటూర్ ఉమ్మడి మండలం మారేడుపల్లి గ్రామంలో చిన్నవ యసు లోనే తల్లిదండ్రులకు దూరం అయిన పిల్లలు బిటుకు వర్షిణి, అశ్విత్ ల జీవనోపాదికి, చదువులకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయాన్ని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ముంజంపల్లి లో మంగళవారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ముంజంపల్లి ఎచ్ ఎం లయన్ సాదుల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్,ట్రెజరర్ లయన్ మీసాల సత్య నారాయణ, సభ్యులు లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ మహేందర్ రావు పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి నరసింహ రాజు, వెంకన్న, రమేష్, శ్రావణి, విజయలక్ష్మి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 22 :** సమగ్ర శిక్ష రాష్ట్రీయ ఆవిష్కర అభియాన్ జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్, సైన్స్ క్విజ్ కాంపిటీషన్ పోటీలో మెట్ పల్లీ మండల జగ్గాసాగర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యని అభ్యసిస్తున్న విద్యార్థిని కొమ్ముల పెళ్లి హరిణి ప్రథమ స్థాయిలో రాణించిగా మంగళవారం భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి అధ్యాపక బృందం సమక్షంలో విద్యార్థిని ఘనంగా శాలువాతో సత్కరించారు .జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించిన హరిణికి అభినందనలు తెలుపుతూ విద్యార్థినీ విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు కోటగిరి ప్రభాకర్,అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగ గంగాధర్,కొట్టాల శ్రీనివాస్, డబ్బా రమేష్,జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 22 :** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీర్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ ముప్పాల రాంచందర్రావు అన్నారు. మంగళవారం కండ్లపల్లి, కందెనకుంట, రంగసాగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినోద్, సభ్యులు సాగర్, రాములు, కృష్ణారావు, రవి, సతీష్, రాజేశం, సీఈఓ తిరుపతి, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టాన్ని తీసుకవచ్చిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సారంగపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు మేలు జరుగు తుందని, సాదాబైనామా, వివిధ రకాల అన్ని సమస్యలు భూభారతితో పరి ష్కారం అవుతాయన్నారు. అనంతరం మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని కోనాపూర్ గ్రామంలో సారంగాపూర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కూమర్, ఆర్డివో మధుసూదన్, తహసీల్దార్ జమీర్, ఎంపిడివో, పిఏసిఎస్ చైర్మన్లు మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాల్లో మోడల్, కస్తూర్బా స్కూల్ విద్యార్థుల ప్రతిభ









**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 22 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల లో ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు.ఎం పిసి ద్వితీయ సంవత్సరంలో ఆకుల శ్రావ్య 1000 మార్కులకు గాను 947 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచింది.క్యాతం నిషా 934 మార్కులు సాధించిన సెకండ్ టాపర్గా నిలిచింది. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 464 మార్కులు పొంది సి,ఎచ్ రాజ్ కుమార్ టాపర్ గా నిలిచారు. 448 మార్కులు సాధించి బి, సంహిత రెడ్డి సెకండ్ టాపర్ గా, 447 తో కె, సంజయ్ రాం మూడవ టాపర్ గా నిలిచారు. బై,పి,సి సెకండ్ ఇయర్ లో 1000 మార్కులకు గాను 949 మార్కులు సాధించి నక్క రమ్య టాపర్ గానిలిచింది. ద్వితీయ స్థానంలో 945 మార్కు లతో బి, ప్రసన్న, తృతీయస్థానం లో 943 తో స్వాతి నిలిచింది. బై పి సి ప్రథమ సంవత్సరంలో 440 మార్కుల కు 405 మార్కు లు జి, సౌజన్య, 379 మార్కుల తో ఎం, పావని నిలిచారు. సి ఈ సి ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 851 మార్కు లు మారం శ్రీజ,మొదటి 821 తో ద్వితీయ స్థానంలో సూరజ్ నిలిచారు. వీరితో పాటు మోడల్ స్కూల్లో మొత్తం ప్రథమ ఇంటర్లో 72 శాతం ద్వితీయ ఇంటర్లో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన ట్లు ప్రిన్సిపాల్ జి,కృష్ణప్రసాద్ తెలిపారు.అలాగే కస్తూర్బా బాలికల పాఠశాలలో బై పి సి ద్వితీయ సంవత్సరం లో జె, హర్షిత 986/1000/ మార్కులు ఓ,అంజలి 970/1000మార్కులు,ఎంపీసీ ద్వితీయ సంవత్స రంలోడి,గాయిత్రి916/1000 మార్కులు,ఇ,హేమశ్రీ908/1000 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. ఈ సంవత్సరం ప్రభుత్వ గురుకులాల్లో ఇంటర్ విద్యార్థులు అత్యధికమార్కులు సాధించి ప్రతిభ చాటడం విశేషం.

# ఇంటర్లో ఎస్సార్ విద్యార్థుల ప్రతిభ



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ ఏప్రిల్ 22 :** ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలోని ఎస్సార్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎస్ఆర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ర్యాంకుల పంటను పండించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని ఎస్ఆర్ కళాశాలలో జోనల్ ఇన్చార్జ్ నేదూరి తిరుపతి ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ సెకండియర్ లో 990 మార్కులకు పైగా ఎంపీసీ విభాగంలో 45మంది విద్యార్థులు, బైపీసీ లో నలుగురు సాధించినట్లు జోనల్ ఇంచార్జ్ తెలిపారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ లో ఎంపీసీ విభాగంలో 465మార్కులకు పైగా 63మంది విద్యార్థులు, బైపీసీ లో 435 మార్కులకు పైన ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కాసర్ల భవాని, అబ్దుల్ రయాన్ లకు 994 మార్కులు, సింధూజ 993 మార్కులు సాధించగా, 992 మార్కులను 16 మంది సాధించారు. ఇంటర్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి సహస్ర 993 మార్కులు, కదిరి స్ఫూర్తి, కొత్తపెల్లి జాహ్నవి 992 మార్కులు, నాదే పూజిత 991 మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో బండి ప్రతిష్ట, మండలోజి వైశాలిని 468 మార్కులు, ఏడూరి విద్యార్థులు 467 మార్కులను సాధించారు. బైపీసీ మొదటి సంవత్సరంలో హజామా హవీన్ 436 మార్కులు, దాడి శివాని కీర్తన వాసవి 435 మార్కులు సాధించారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఎంట్రన్స్ పరీక్షల్లో ర్యాంకులు సాధించి మంచి కోర్సుల్లో చేరాలని సెకండియర్ విద్యార్థులకు ఆయన సూచించారు. భవిష్యత్తుకు ఇంటర్ మార్కులు పునాది అని సూచించారు. అలాగే సెకండియర్ లో సైతం మంచి మార్కులు సాధించి విద్యాసంస్థలు పేరు నిలబెట్టాలని మొదటి సంవత్సరం విద్యార్థులకు సూచించారు. తమ యాజమాన్యం, అధ్యాపకుల కృషితోనే ర్యాంకులు సాధించామని విద్యార్థులు చెప్పారు. విద్యార్థులను విద్యాసంస్థలు చైర్మెన్ వరదా రెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, డీజీఎం వాసుదేవ రెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అభినందించారు.

## కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 22 :** మల్లాపూర్ మండలంలోని సాతారం, చిట్టాపూర్, ముత్యంపేట, సిరిపూర్ మోగిలిపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలను మంగళవారం ఏఎంసీ చైర్పర్సన్ అంతడపుల పుష్పలత, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఎ గ్రేడ్ రకం రూ.2320, కామన్ గ్రేడ్ రకం రూ.2300 ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వహాకులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ వీర్సింగ్, ఏపీఎం దేవరాజ్, మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి, సీసీలు రమేశ్, లక్ష్మిరాజం, రాజు, స్రవంతి, వీవోఏలు లక్ష్మి, మమత, కొనుగోలు కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినికి స్టేట్ ర్యాంకు




**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని గొండ హర్షిణి ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి స్టేట్ 7వర్యాంకు సాధించింది. ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో సాయిప్రియ 968, బైపిసి విభాగంలో 959, సిఈసి విభాగంలో అఖిల 842 మార్కులు, ప్రథమ సంవత్సర బైపీసీ విభాగంలో రమ 420, సిఈసి విభాగంలో ఇంద్రని 405 మార్కులు సాధించారని తెలిపారు.

## రైతు మహోత్సవానికి హాజరైన నాయకులు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, ఏప్రిల్ 22 :** నిజామాబాద్లో మంగళవారం జరిగిన రైతు మహోత్సవానికి మెట్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కూన గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తహెర్ బీన్ హందన్ లను కలిశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు ఖుతుబోద్దీన్ పాషా,అందేమారుతీ,రాజు, రైతులు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకులు సాధించిన రవీంద్ర బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులు




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 22 :** మెట్ పల్లి పట్టణంలోని రవీంద్ర బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు.మొదటి సంవత్సరం BIPC లో ఉమ్మె హబీబా 440 కి గాను 437 మార్కులు,MPC లో P. వర్షిణి 470 గాను 464 మార్కులు CEC లో దీబా తరన్నుమ్ 500 లకు గాను 490 మార్కులు సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచారు. ఇదే విధంగా రెండవ సంవత్సరం MPC లో N. శ్రీజ 1000 మార్కులకు గాను 990,BIPC లో K.రష్మిత 1000 కి గాను 988,రుషిత అఫీఫా 1000కి 983 CECలో జైనాబ్ 1000 కి గాను 983 మార్కులు సాధించి స్టేట్ టాపర్ లుగా నిలిచారు వీరిని కళాశాల బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# మోఖిపై ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** కమాన్ పూర్ మండలం లోని నాగారం లింగాల గ్రామాల హద్దుల్లో గల రైతులకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగల్ విండో డైరెక్టర్ వైనాల రాజు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షణ కోరారు. మంగళవారం లింగాల నాగారం రైతు వేదిక వద్ద భూభారతి ఆర్ ఓ ఆర్ నూతన చట్టం అవగాహన సదస్సులో వైనాల రాజు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ధరణి వల్ల భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు ఇబ్బంది పడ్డాడని... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని అందుకు అనుగుణంగానే రైతులు మేధావులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతిని తీసుకురావడం జరిగిందని ఈ చట్టం వలన ప్రతి రైతుకు లబ్ధి జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని గతంలో తీసేసిన కబ్జా కాలాన్ని ఉంచడం జరుగుతుందని ప్రతి సంవత్సరం భూమికి సంబంధించి హక్కుదారుల లిస్టు గ్రామసభల్లో డిస్ప్లే చేస్తారు అని రిజిస్ట్రేషన్ పేర్కొన్నారు. సమయంలో రిజిస్ట్రేషన్ తో పాటు మ్యాపింగ్ ఫోటోలు కూడా ప్రింట్ చేసి ఇవ్వడం జరుగుతుందని పీఎం 33 కొటేషన్ కు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న గతంలో మాదిరిగా కోర్టుకు వెళ్లాల్సిన పనిలేదని ఎమ్మార్వో స్థాయిలోనే ఇట్టి కార్యక్రమాలు పూర్తి చేయబడుతాయని దానిపై రివ్యూకు అవసరమైతే ఆర్డీవో కి కలెక్టర్ వద్దకు వెళ్లి అధికారం రైతుకు ఉంటుందని కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని నిత్యం 24 గంటలు అధికారులు ప్రజా ప్రభుత్వం రైతన్నకు మేలు చేయాలనే లక్ష్యం తోటే కొత్త ఆర్ఓఆర్ చట్టం తెచ్చిందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఆర్ఐ స్రవంతి ఎంపీ ఓ భాస్కర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** పాలకుర్తి మండలంలోని కన్నాల మరియు రణాపూర్ గౌడ కులస్థుల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాలాభిషేకం కార్యక్రమంలో భాగంగా గౌడ్ కులస్థులు ఆహ్వానం మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య మరియు గౌడ కులస్థులు ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్లో రాణాపూర్ మరియు కన్నాల గ్రామ గౌడ కులస్థుల ఈత చెట్లు కోల్పోయినందుకు నష్టపరిహారంగా రాణాపూర్ గ్రామానికి 5,10,000/- (ఐదు లక్షల పది వేల) రూపాయలు మరియు కన్నాల గ్రామానికి 4,50,000/- (నాలుగు లక్షల యాభై వేల) రూపాయలు ఇప్పించినందుకు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిదంగా మంత్రి శ్రీధర్ బాబు కి మరియు జిల్లా కలెక్టర్ కొయ్య హర్ష కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంద్ర శంకర్, గౌడ సంఘం అధ్యక్షులు సముద్రల కానుకయ్య, మాజీ ఉపసర్పంచ్ బాలాగోని కుమార్ గౌడ్, కంకటి రవి గౌడ్, పురెళ్ల చందు గౌడ్, పరుశురాం గౌడ్,నేరాళ్ల శ్రీనివాస్ గౌడ్,బుర్ర రాజ్ గౌడ్, చంద్రయ్య గౌడ్,రమేష్, సముద్రాల మొండి గౌడ్, నాగుల శంకరయ్య, నాగుల సంజీవ్, గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్య

**-ఎంఈఓ విజయ్ కుమార్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఉంటాయని అలాగే నాణ్యమైన విద్య లభిస్తుందని కమాన్ పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కమాన్పూర్ మండలంలోని నాగారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యొక్క కరపత్రాలు ఆవిష్కరించి బడిబాట ర్యాలీ నిర్వహించారు. అలాగే గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల కల్పించే సౌకర్యాలను ప్రజలకు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ లతో పాటు రుచికరమైన సమతుల మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో ఏర్పాటు చేస్తూ, వారానికి 3 కోడిగుడ్లు, బలవర్ధక రాగిజావాను అందిస్తుందని తెలిపారు. విద్యా వ్యవస్థలో కాలాను గుణంగా వచ్చే మార్పులకు అనుగుణంగా వృత్యంతర శిక్షణ తరతులకు హాజరయ్యే, సుశిక్షితులు, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు ఉండడం వలన బోధన బట్టీ విధానంలో కాకుండా కృత్యాధార భోధన చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒత్తిడిలేని నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. శ్రవణ్ కుమార్ సహ ఉపాధ్యాయులు మల్లేష్ గోదారి, లక్ష్మీరాజం, మాధవి రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వెల్‌కు మరమ్మతులు చేయించండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ముస్లింల ఖబ్రస్తాన్ లో గల బోర్‌వెల్‌కు మరమ్మతులు చేయాలని ముస్లిం సోదరులు కోరుచున్నారు. గత రెండు నెల క్రితం బోర్వెల్ చెడిపోయిన ఎవరు పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. ఎవరైనా మరణిస్తే ఖననం అనంతరం చేసే కార్యక్రమాలకు బోర్వెల్ లేకపోవడంతో దూరం నుండి నీరు తెచ్చుకునే పరిస్థితి దుస్థితి నెలకొందని ముస్లిం సోదరులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని చెడిపోయిన బోరుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



## రిసోర్స్ పర్సన్‌గా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా)ఏప్రిల్ 22 :** ఏప్రిల్ 24 లోపు మండల & జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్ గా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో మండల స్థాయి జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్స్ గా పని చేయుటకు అర్హత గల ఉపాధ్యాయ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హత ఆసక్తిగల గెట్ ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపాల్, టిజిటి, పిజిటి లు, స్కూల్ అసిస్టెంట్ , ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఏప్రిల్ 24 సాయంత్రం 5:00 లోగా దరఖాస్తులను తగిన సర్టిఫికెట్స్, రిసోర్స్ పర్సన్గా చేసిన సర్టిఫికెట్ ఇతర యాక్టివిటీ సర్టిఫికెట్స్ జతపరిచి విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు. అభ్యర్థులను జిల్లా స్థాయి కమిటీ ఇంటర్వ్యూ డెమో సెషన్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, ఇతర వివరాలకు సమగ్ర శిక్ష జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్ ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కుష్టు వ్యాధి ప్రారంభంలోనే నివారించవచ్చు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** కుష్టు వ్యాధిని ప్రారంభంలోనే నివారించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. కుష్టి వ్యాధి నివారణకు రాష్ట్ర బృందం పర్యటన మంగళవారం కమాన్ పూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. కుష్టి వ్యాధి రైత సమాజం కొరకు వైద్య సిబ్బందితో పాటు సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాష్ట్ర బృందం సభ్యుడు డాక్టర్ సంపత్ పేర్కొన్నారూ. కమాన్ పూర్ పిహెచ్ సి ని మంగళవారం సందర్శించి అక్కడి వైద్య సిబ్బందికి కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించారు. మరియు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రాథమిక దేశాల్లోనే గుర్తించి ఎం డి టి మాత్రలు ఎండిటి డ్రాప్స్ ద్వారా అంగవైకల్యం రాకుండా పూర్తిగా నిర్మూలిం చవచ్చని, పేర్కొన్నారు. మరియు కుష్టు వాధి సర్వే ఏఎన్ఎం అండ్ ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యుడు డాక్టర్ సంపత్ డి పిఎం ఓ సకల రెడ్డి వెంకటేశ్వర చారి, డిఎస్ఓ సురేందర్ మరియు సువార్త, దేవి సింగ్, రమేష్, సత్యనారాయణ, మరియు సిబ్బంది పీహెచ్ఎన్ లలిత హెచ్ వి రాజేశ్వరి మరియు బాలభారతి శైలజ ఇందిరా మెటిండా శ్యామల శ్రీలత స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నల్ల హర్షితకు బైపీసీలో 991



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** పెద్దపెల్లి జిల్లాలోని రాఘవపూర్ లో నిర్వహించబడుతున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, మంథనిలో సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విద్యార్థిని నల్ల హర్షితకు 991 మార్కులు పొందింది. రామగిరి మండలం పన్నూరు గ్రామ పద్మశాలి కుటుంబానికి చెందిన నల్ల శ్రీనివాస్-రజిత పెద్దకూతురు నల్ల హర్షిత ఇంటర్మీడియట్ బై పి సి లో 991 మార్కులు పొందటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం హర్షిత ఎంబిబిఎస్ లో సీటు పొంది డాక్టర్ అవ్వాలని కోరికతో నీట్ పరీక్షకు కరీంనగర్ లో కోచింగ్ తీసుకుంటున్నారు. ఇదే పట్టుదలతో నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి మంచి కాలేజీలో సీటు పొంది వైద్య విద్యనభ్యసించి ప్రజలకు వైద్యసేవ చేయాలని ఆకాంక్షిస్తూ పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశం వర్షితను అభినందించారు.

# పెద్దపల్లి జిల్లాలో టాప్ కమాన్‌పూర్ ప్రభుత్వ కళాశాల

**-95.4% జిల్లాలో ప్రథమ స్థానం**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 22 :** ఇంటర్ ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలో కమాన్ పూర్ (గుండారం) ప్రభుత్వ కళాశాల మొదటి స్థానం సాధించింది. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 14 కళాశాలలు ఉండగా ఇందులో కమాన్ పూర్ (గుండారం) 95.4% సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే రెండవ స్థానంలో రామగుండం జూనియర్ కళాశాల 71.2 శాతం, గోదావరిఖని




బాలికల కళాశాల 69.3% సుల్తానాబాద్ జూనియర్ కళాశాల 65.5% ప్రభుత్వ జూనియర్ కళాశాల ముత్తారం 64.2% పెద్దపల్లి గర్ల్స్ కళాశాల 58.3% ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓదెల 53.3% ప్రభుత్వ జూనియర్ కళాశాల మంథని బాయ్స్ 51.3 శాతం జూనియర్ కాలేజ్ గోదావరిఖని 42.2% ప్రభుత్వ జూనియర్ కాలేజీ జూలపల్లి 40.4% ప్రభుత్వ జూనియర్ కళాశాల గర్ల్స్ మంథని 40 శాతం పెద్దపల్లి జూనియర్ కాలేజ్ బాయ్స్ 35.1% ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మారం 29 శాతం ప్రభుత్వ జూనియర్ కళాశాల కాల్వ శ్రీరాంపూర్ ఈ విధంగా ర్యాంకులు సాధించాయి. కాగా ప్రథమ స్థానం సాధించిన కమాన్ పూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాసిమాల సుధాకర్‌ను ఉపాధ్యాయులను తిక్క రమేష్ రూప వసీమా వంశీ హేమచందర్ తదితరులను పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనార్టీ గురుకుల

# కరీంనగర్ బాలుర-3 విద్యార్థుల ప్రభంజనం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 22 :**

2024-25 ఇంటర్ ఫలితలలో మొగ్దుంపూర్ లోని మైనారిటీ గురుకుల కళాశాల కరీంనగర్ బాలురు 3 విద్యార్థులు తమ సత్తా చాటారు. ఒకేషనల్ ఎంఎల్టీ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరంలో 100%, ఈటీ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించింది. ఈటీ రెండవ సంవత్సరంలో చరణ్ తేజ



(HT. No: 2535500142) 993/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించగా, %మీూ% మొదటి సంవత్సరంలో మహమ్మద్ రెహమాన్ (HT. No: 2535400296) 493/500 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాడు. మొదటి సంవత్సరంలో 55 మందికి గాను 36 మందికి 400కు పైగా మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో 45 మందికి గాను 16 మందికి 900లకు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పోరాండ్ల చంద్రమోహన్ గ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని కరీంనగర్ డిఎండబ్ల్యూఓ పవన్ కుమార్ , కరీంనగర్ మైనారిటీ గురుకులాల ఆర్ ఎల్ సి సురేష్ అభినందించారు.

# సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

**-ఆర్.జి- త్రీ జి.యం**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 08 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను మంగళవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం



ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందజేసిన జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డి

**-ధన్యవాదాలు తెలియజేసిన 22మంది క్రీడాకారులు**

**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 22 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లి,అరకాల పల్లెల కు చెందిన 22మంది క్రీడాకారులకు ఇటీవల మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చిట్యాల మనోహర్ రెడ్డి జ్ఞాపకార్థము క్రీడా దుస్తులను లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,సీనియర్ జర్నలిస్ట్ గాదె



రఘునాథరెడ్డి మంగళవారం అంద జేశారు.గాదె రఘునాథ్ రెడ్డి బావ అరకలపల్లెకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ మనోహర్ రెడ్డి జ్ఞాపకార్థము వారి కుమారుడు చిట్యాల తిరుమలరెడ్డి క్రీడాకారులకు డ్రెస్ కోడ్ దుస్తులను గ్రామ తాజా మాజీసర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి,లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డితో కలిసి క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తే వారు జాతీయస్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు.గతంలోను లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రితో పాటు క్రీడా దుస్తులను అందిస్తూ సహాయ సహకారాలు ప్రోత్సహిస్తున్నా రని రఘునాథరెడ్డిని అభినందించారు. యువకులు క్రీడలలో గెలుపొందుతూ గ్రామానికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గునుకులపల్లి,అరకాలపల్లి క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు







**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 95.38% అలాగే రెండవ సంవత్సరంలో 89 శాతం ఉత్తీర్ణులయ్యారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో మొదటి సంవత్సరం 65 మంది విద్యార్థులకు గాను 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే రెండో సంవత్సరంలో 82 మంది విద్యార్థులకు గాను 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు అయ్యారు. అలాగే మొదటి సంవత్సరం విద్యను అభ్యసించి ఉన్న ఎంపీసీ చిలువేరి మహేశ్వరి 422/470 మార్కులు ఊమల విశాలి బైపీసీ 415/440 అలాగే సాట్ల శ్రీనిధి సి ఈ సి 462/500 అలాగే రెండో సంవత్సరంలో అరికెల విశాలి ఎంపీసీ 960/1000, దండే రిషిత బైపిసి 928/1000, కొలిపాక సాయి చరణ్ 858/1000, ఇలా మార్కులు సాధించారు. కాగా ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్, ఉపాధ్యాయులు తిక్క రమేష్ జాలిగాం రమేష్, హేమచందర్, వంశీ, రూప, వసీమా తదితరులు అభినందించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 22 :** 44వ డివిజన్ శర్మనగర్,సాహేత్ నగర్ లో 20 లక్షలతో మురుగు కాల్వ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సుడా నిధులతో నిర్మించే ఈ పనులను నెల రోజుల్లోనే పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు.వర్షాకాలం ప్రారంభం అయ్యే నాటికి సుడా పరిధిలో ఉన్న అన్ని ప్రధాన అనులన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్ర శేఖర్,మిరాజ్, మాసుం ఖాన్, డి ఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్,ముల్కల కవిత బషీర్ భారీ జ్యోతిరెడ్డి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో న్యాయవాదులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 22 :** ఇటీవల తెలంగాణ హైకోర్టులో న్యాయవాదులుగా నమోదు అయిన షేక్ అలీమ్ ఉద్దిన్, మొహమ్మద్ తౌహిద్, మొహమ్మద్ రఫీ లను ఘనంగా సత్కరించారు. అలాగే, నిషేధ మరియు ఎక్సైజ్ శాఖలో 'సీనియర్ అసిస్టెంట్'గా పదోన్నతి పొందిన మొహమ్మద్ సర్వార్ ని కూడా ఈ సందర్భంలో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ అతిథులుగా ఖలీల్ (రిటైర్డ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్), నిసార్ (యునైటెడ్ టీం అధ్యక్షులు), ఎస్.ఎ. అరఫాత్ (ఎస్ఐ, ఎస్‌టీఎఫ్ - పీఅండ్ఈ, హైదరాబాద్), ఆసిమ్ (యూత్ లీడర్), జంషీద్ (అకౌంటెంట్, అశోక్ లేలాండ్) హమీద్ హుస్సెయిన్ (బిల్డర్) పాల్గొన్నారు. సన్మానితుల విజయాలను అభినందిస్తూ, భవిష్యత్తు అభివృద్ధికి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ దేవతల దీవెనతో ప్రజలు చల్లంగా ఉండాలి

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** గ్రామ దేవతల దీవెనతో ప్రజలంతా చల్లంగా సుభిక్షంగా ఉండాలి అని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మంథని నియోజకవర్గం పాలకుర్తి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం నూతనంగా ప్రతిష్టించబడిన



శ్రీశ్రీ శ్రీ లక్ష్మి భూలక్ష్మి అమ్మవార్ల విగ్రహం మరియు గ్రామ శిల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఎంపీ వంశీకృష్ణ మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ శిలకు తొలి పూజ చేసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు అభివృద్ధి, శాంతి, ఐక్యత కలగాలని ఎంపీ ఆకాంక్షించారు. పూర్వీకుల సంప్రదాయాలను కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధికి అంతరంగంగా పాటుపడాలని అన్నారు. ఈ మహోత్సవం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఎంపీ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ యువతకు ఎంపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళలు భారీ ఎత్తున హాజరై మంగళహారలతో వచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొగరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి, )ఏప్రిల్ 22 :** ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం రూపొందించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 2024-25 విద్యా సంవత్సరంలో తొలి మెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు చదవడం రాయడం, గణితం లో కనీస అభ్యాసన సామర్థ్యం అందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ప్రశంస నీయమని కలెక్టర్ అభినందిం చారు. ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరం లో కూడా మరింత మెరుగ్గా ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంలో కృషిచేసిన ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందిస్తూ సర్టిఫికెట్ ను పంపిణీ చేశారు. అనంతరం జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ రావు, మల్యాల జ.డ్పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సత్య లక్ష్మిలను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో రైతులు ఆనందంగా ఉండాలని లక్ష్యంతో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగిందని, కాంగ్రెస్ నాయకుడు బర్ల శ్రీనివాస్ , తోట చంద్రయ్య అన్నారు. మండలం సెంటినరీ కాలనీలో మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి వల్ల రైతులు అనేక కష్ట నష్టాలు పడ్డారని సంవత్సరాల కొద్దీ ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరగడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తులు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం




ఏర్పడిన 16 నెలల్లో రెండు లక్షల రుణమాఫీ, భూభారతి, ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు , సన్నబడ్లకు 500 బోనస్, ఇలాంటి పథకాలు రైతు సంక్షేమ మానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,, భూభారతి యాప్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, నేరుగా తమ సమస్య లను తాసిల్దార్ ను కలిసె వీలు ఉంటుందని, గతంలో ఇలాంటి పరిస్థితులు లేవని , వారన్నారు . ఇప్పటికే వేల వందలాది రైతులు తమ భూములు తప్పు పడితే మార్చుకునే అవకాశం లేక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయితే వెంటనే ధరణి బంగాళాఖాతంలో వేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్పడం జరిగిందని, వారు తెలిపారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరిణి ఎన్నో కష్టాలు నష్టాలు తెచ్చిపెట్టిందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్, రత్నాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకుడు బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి కామరాతి


# అమ్మవారి కళ్యాణ మహోత్సవం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో బుధవారం నుండి శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి సహిత కామరాతి అమ్మవారి కళ్యాణ మహోత్సవాలు బుధవారం నుండి జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం దేవుళ్లకు పాలు నెయ్యి సమర్పణ. 24న పోచమ్మ బోనాలు రాత్రి రఘు పొడుచుట(దేవుని దాచుట) 25న లింగాలు తీసుట, 26న రాత్రి లగ్గం బోనాలు పూజించుట, 27న సాయంత్రం గావ్ పిల్ల లగ్గ పట్నం, 29న నాగేల్లి బోనాలు, 30న నాగేల్లి పట్నం, మే 1న ఎట్టి మూలలతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గొల్ల కురుమలు




అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన విప్ అడ్లూరి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని దోనూరు గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యర్థమే ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలుఏర్పాటు చేసిందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు. మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 22 :** బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. ద్వితీయ సంవత్సర ఎంపిసి విభాగంలో బోరే రోషిని 957, గుమ్ముల హారిక 925, మేడి అజయ్ 921 మార్కులు, సిఈసి విభాగంలో శ్రీవాణి 830. హెచ్ఐసి విభాగంలో రుచిత 614, ప్రథమ సంవత్సర ఎంపిసి విభాగంలో చిల్నేని రగిణి 402, బైపిసి విభాగంలో సమత 402, సిఈసి విభాగంలో రమ్య 400 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు.

# ఘణంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసయ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి, నరసయ్య దంపతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు,నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో కలకాలం చిలుక గోరింకల్లా నరసయ్య దంపతులు జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ బాయ్ , ఏ జి పి అడ్వకేట్ పసుల కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి,నంది కిషన్ , ఎడ్ల రాజ్ కుమార్ వంగ మల్లారెడ్డి, సిర్రం నాగరాజు యాదవ్ , ముద్దుల శ్రీపాల్ రెడ్డి , గుర్రపు రాములు గంట వెంకటేష్ గౌడ్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 22 :** ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాల,కళాశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మంగళవారం మానకొండూర్ మండలం దేవంపల్లిలోని గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి ఎస్.అనురాగ్ తోపాటు జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయిన మరో 12 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాలు కప్పి సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారనడానికి ఇక్కడి విద్యార్థులు జేఈఈ పరీక్షల్లో సాధించిన ఉత్తమ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు.ర్యాంకు సాధించిన అనురాగ్ తోపాటు జేఈఈ లో క్వాలిఫై అయిన మరో 12 మంది విద్యార్థులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిన అద్యాపక బృందాన్ని,విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. విద్యార్థులను చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని అధిగమించడానికి సాధన చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయం మన సొంతమవుతుందని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సురేష్, దూలం దేవేంద్ర, నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేశం, గుడాల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, జీడి శ్యామ్,బుర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సాధా బైనామా

# దరఖాస్తులకు భూ భారతితో పరిష్కారం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఏప్రిల్ 22 :** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను



నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుం దని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , కమాన్ పూర్ తహసిల్దార్ ఎం వాసంతి, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఎంపీడీవో గంగాల లలిత, ఎంపీ ఓ కాట భాస్కర్ ,నాయకులు వైనాల రాజు, తాటికొండ శంకర్, ఆకుల ఓదెలు, కటకం రవీందర్, కటకం నారాయణ ,షీలారపు మల్లయ్య ,భద్రపు శంకర్, సాగి శ్రీధర్ రావు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీడ్కోలు సమావేశం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 22 :** ధర్మపురి మండలంలోని కమలాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ భవిష్యత్ లో ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయిలో ఉండాలని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేక వేషధారణలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుల మహేష్, ఉపాధ్యాయ బృందం మ్యాన పవన్ కుమార్ , ప్రీతి,ఆసిఫ్ బెగ్, నూనావత్ రాజేష్, సూర్య తేజ, సంపూర్ణ మరియు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి సన్మానం



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 22 :** రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న షేక్ నసీమ్ అహ్మద్ మంగళవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవి విరమణ మహెూత్సవానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై షేక్ నసీమ్ అహ్మద్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ షేక్ నసీమ్ అహ్మద్ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు పునాదులు వేశారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి నిత్యం కృషి చేశారని కొనియాడారు. పదవి విరమణ అనంతరం షేక్ నసీమ్ అహ్మద్ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం ఎం.ఏ. రహీమ్, ఉపాధ్యాయులు ఎం.ఏ. లతీఫ్, ఎండీ సమీయుద్దీన్, ఖతీబుద్దీన్, ఫహీమ్ ఉద్దీన్, డాక్టర్ టి. శ్రీనివాస్, ఆర్. రాజ్‌కుమార్, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి అని బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె పెంచికలపేట గొల్లపల్లి నాలుగు గ్రామాల్లో ఈనెల 27న జరిగే చలో వరంగల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనలో విఫలమైందని ప్రతి గడపగడపకు తెలపాలని అన్నారు. అలాగే రజతోత్సవ సభకు కమాన్ పూర్ మండలం నుండి భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, మాజీ సర్పంచులు కొండా వెంకటేష్ నీలం సరిత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి డిసెల ఉమా సంపత్ , మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, మరియు వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.